పార్వతీపురం ఏఎస్పీగా మనీషా

బెలగాం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): పార్వతీపురం ఏఎస్పీగా మనీషా వంగలరెడ్డిని నియమించారు. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్‌గా పని చేసిన ఆమెను పార్వతీపురానికి బదిలీ చేశారు. ఇప్పటివరకు పార్వతీపురం ఏఎస్పీగా పని చేసిన అంకితా సురానాను సత్యసాయి జిల్లా ఏఎస్పీ (అడ్మిన్)గా బదిలీ చేసిన విషయం తెలిసిందే. కాగా నూతన ఏఎస్పీ మనీషా త్వరలోనే జిల్లాకు రానున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

భక్తుల భద్రతకు భరోసా కల్పిస్తారా?

- కాశీబుగ్గ ఘటనతో పటిష్ట చర్యలు అవసరం
- జిల్లాలో కొన్నిచోట్ల అంతంతమాత్రంగానే వసతులు
- సమన్వయంతో పనిచేస్తే మేలు
- ప్రభుత్వ ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగం
- ఆలయాల్లో విస్తృత ఏర్పాట్లు
- రద్దీని నియంత్రించేందుకు ప్రణాళికలు



నారాయణపురంలో నీలకంఠేశ్వర స్వామి ఆలయం

పార్వతీపురం, నవంబరు2 (ఆంధ్రజ్యోతి)

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో మన్యంలో ఆలయాల భద్రత అంశం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. దీనిపై భక్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తపై ఎటువంటి దురదృష్టకర ఘటనలు సంభవించకుండా చూడాల్సి ఉంది. భద్రతపై భక్తులకు భరోసా కల్పించాల్సి ఉంది. అయితే జిల్లాలో ఉన్న పరిస్థితిపై ఇప్పటికే ప్రభుత్వం ఆరా తీసింది. ఏయే ఆలయాల్లో ఎప్పుడెప్పుడు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతారు? ఎంత మంది భక్తులు వస్తారు? క్యూలైన్ల పరిస్థితి, దర్శన ఏర్పాట్లు ఏ విధంగా ఉంటాయనే విషయాలను సేకరించింది. అంతటా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పోలీసు బందోబస్తు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లాయంత్రాంగం భద్రతా చర్యలు చేపడుతుంది.

ఇదీ పరిస్థితి..

కార్తీకం, ఇతర సందర్భాలలో పార్వతీపురం మండలం అడ్డాపుశీల కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద గుహాలయానికి భారీగా భక్తులు తరలివస్తుంటారు. శివలింగం దర్శనం, ప్రత్యేక పూజల కోసం పోటీపడుతుంటారు. కొమరాడ మండలం గుంప సోమేశ్వరాలయానికి కార్తీక సోమవారాలు, మహా శివరాత్రి సమయాల్లో వేలాదిగా జనం తరలివస్తుంటారు. పాచిపెంట మండలం పారమ్మకొండ వద్ద ఈ నెల 17న పండుగ వాతావరణంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తారు. అన్న సమారాధన కార్యక్రమానికి సుమారు ఐదు వేల మంది హాజరుకానున్నారు. సాలూరు పంచముఖేశ్వర ఆలయం వద్ద ఈనెల 5న నిర్వహించే జ్వాలాతోరణం కార్యక్రమానికి సుమారు ఐదు వేల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంది. బలిజిపేటలో నీలకంఠేశ్వర స్వామి ఆలయం, నారాయణపురం, గలావల్లి గ్రామాల్లో ప్రసిద్ధిగాంచిన శివాలయాలు, సీతానగరం మండలంలో వేణుగోపాలస్వామి, సువర్ణముఖేశ్వర ఆలయాలు, భామిని మండలంలో పెద్దదిమిలిలో ఉన్న ఎండల మల్లికార్జునస్వామి ఆలయాలకు కూడా ఈ కార్తీకంలో భారీగా భక్తులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆయా ఆలయాల్లో దేవదాయ శాఖాధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి.



సాలూరు పంచముఖేశ్వర స్వామి ఆలయంలో..

తోటపల్లిలో ఏర్పాట్లు ఇలా..

గరుగుబిల్లి: తోటపల్లి వేంకటేశ్వర, కోదండరామస్వామి దేవస్థానాల పరిధిలో భక్తులకు అసౌకర్యం కలగకుండా యంత్రాంగం చర్యలు చేపడుతుంది. కార్తీకమాసం దృష్ట్యా స్వామివారి దర్శనానికి 20 వేలకు పైగా భక్తులు వచ్చినా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, ఖాళీ ప్రాం తంలో టెంట్లు ఏర్పాటు చేశారు. సుమారు 200 మందికి పైగా శ్రీవారి సేవకులు, ట్రస్ట్ సభ్యులు సేవలందించనున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం కేటాయించారు. నాగావళి నదిలో స్నానాలు ఆచరించే సమయంలో ప్రమాదాలు నెలకొనకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. తాగునీరు, భోజన సౌకర్యం కల్పించనున్నారు. దేవస్థానం పరిధిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక, జల వనరులశాఖ సిబ్బందికి ముందస్తు సమాచారం అందించ నున్నామని ఈవో బి.శ్రీనివాస్ తెలిపారు.



తోటపల్లిలో భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేసిన దృశ్యం



భామిని మండలం పెద్దదిమిలిలో మల్లికార్జునస్వామి ఆలయం

ఇలా చేస్తే మేలు..

భక్తుల భద్రతకు పెద్దపీట వేసి ఆలయాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. సాఫీగా దైవ దర్శనమయ్యేలా చేయడంతో పాటు క్యూలైన్‌లో ఉన్నవారికి తాగునీరు, పిల్లలకు పాలు, ఇత రత్రా వసతులు కల్పించాల్సి ఉంది. భక్తుల మధ్య తోపులాట, ఇతరత్రా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంది. పోలీసు, ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత దేవదాయ శాఖాధికారులపై ఉంది. పురాతన ఆలయాలు, గుహాలయాలపై కూడా దృష్టి సారించాలి. అవసరమైతే పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాలి. వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ దేవాలయాలు ఎన్ని ఉన్నాయి.. ఏయే సందర్భాలలో ఎంతమంది భక్తులు దర్శించుకుంటారు.. కల్పించాల్సిన భద్రతా ఏర్పాట్లపై సమీక్షించాల్సి ఉంది. కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవదాయశాఖాధికారులు మరింత అప్రమత్తం కావాలని జిల్లావాసులు కోరుతున్నారు.

సాలూరు పంచముఖేశ్వరాలయంలో..

సాలూరు: పట్టణంలోని పంచముఖేశ్వరస్వామి ఆలయం వద్ద ఇప్పటికే క్యూలైన్లు, బారికేడ్లను అధికారులు ఏర్పాటు చేశారు. కార్తీక సోమవారాలు, ఇతర ముఖ్యమైన పర్వదినాలలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకున్నట్టు పట్టణ సీఐ అప్పలనాయుడు తెలిపారు. అన్ని ఆలయాల వద్ద సుమారు 20 మంది వరకు పోలీసు బందోబస్తు పెడుతు న్నామన్నారు. ● సాలూరు రూరల్: సాలూరు మండలంలో పారన్నవలస, శివరాంపురం, పాచిపెంట (మిగతా 8వ పేజీలో..)

అప్రమత్తంగా ఉండాలి..

కార్తీకమాసంతో పాటు ఇతర పుణ్యదినాల్లో దేవాలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవదాయ శాఖాధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి. నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో ప్రముఖ ఆలయాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలి.

-గుమ్మిడి సంధ్యారాణి, మంత్రి

ప్రత్యేక దృష్టి సారించాలి..

జిల్లాలో ప్రముఖ ఆలయాలపై పార్వతీపురం, పాలకొండ సబ్‌కలెక్టర్లు, తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలి. మూడు వేలు కంటే మించి భక్తులు రద్దీగా ఉన్న ఆలయాల వద్ద తీసుకో వాల్సిన చర్యలపై ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రణాళికలు రూపొందించాలి. ఇందులో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, ఈవెంట్ ఆర్గనైజర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వాములవ్వాలి. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి. సమావేశాలు, బహిరంగ కార్యక్రమాల్లో ఎటువంటి నష్టం జరగకూడదు. జనసమూహం ఉన్న చోట క్యూ లైన్ ఏర్పాటు చేయాలి. ప్రజల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని పోలీస్ సిబ్బందిని నియమించాలి. పార్కింగ్ ప్రాంతాలను దూరంగా ఏర్పాటు చేసి, రద్దీని నియంత్రణకు తగినంత సిబ్బందిని కేటాయించాలి. పోలీస్, రెవెన్యూ, దేవదాయ, ఫైర్‌సర్వీసెస్, వైద్య ఆరోగ్యశాఖల నిర్వాహకులు సమన్వయం చేసుకుని భద్రతా ఏర్పాట్లను సమీక్షించాలి.

-ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్

విచారణ సరే.. చర్యలెప్పుడు?

- తేలని కొమరాడ నిధుల దుర్వినియోగం పంచాయితీ
- అధికారుల తీరుపై విమర్శల వెల్లువ



పార్వతీపురం/కొమరాడ, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కొమరాడ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై చర్యలు కానరావడం లేదు. విచారణ చేపట్టి నెలలు గడుస్తున్నా.. ఇంతవరకు అధికారులు ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. దీంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా కొమరాడ పంచాయతీలో రూ.30 నుంచి రూ.40 లక్షలను పక్కదారి పట్టించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతంలో ఆ పంచాయతీ వాసులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అనేకసార్లు పీజీఆర్ఎస్‌లో కూడా వినతిపత్రాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ విచారణకు ఆదేశించారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదు. జాప్యం చేస్తూ కాలం గడిపారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవడంతో కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. దీంతో ఆగస్టు 13న జిల్లా పంచాయతీ అధికారి కొండలరావుతో పాటు ఇతర అధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. అయితే నేటికీ బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఇప్పటికే నివేదిక సిద్ధమైతే కొంతమంది కార్యదర్శులతో పాటు సర్పంచ్ చెక్‌పవర్ కూడా రద్దు అయ్యేది. కానీ ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకోలేదంటే ఎవరిని రక్షించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో పార్వతీపురం, సీతానగరం మండలాల్లోని పంచాయతీల్లో నిధులు దుర్విని యోగమైతే సర్పంచ్‌ల చెక్‌పవర్ రద్దు చేసి, కార్యదర్శులను సస్పెన్షన్ చేశారు. కానీ కొమరాడలో మాత్రం ఎటువంటి చర్యల్లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. దీనిపై డీపీవో కొండలరావును వివరణ కోరగా.. 'కొమరాడ పంచాయతీలో నిధుల దుర్విని యోగంపై విచారణ చేపట్టాం. దీనిపై నివేదిక తయారు చేస్తున్నాం. త్వరలోనే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు.



కొమరాడ గ్రామ సచివాలయం

తిరిగొచ్చాయ్!



- గరుగుబిల్లిలో గజరాజుల సంచారం

గరుగుబిల్లి, నవంబరు2(ఆంధ్రజ్యోతి): గరుగుబిల్లి మండలానికి గజరాజులు తిరిగొచ్చాయి. గత కొద్ది రోజులుగా పార్వతీపురం, కొమరాడ మండలాల్లో సంచరించిన ఏనుగులు ఆదివారం తెల్లవారుజామున జియ్యమ్మవలస మండలం సంతోషపురం పంచాయతీ ఖడ్గవలస రహదారిలో హల్‌చల్ చేశాయి. అటవీ శాఖ సిబ్బంది, ట్రాకర్లు స్పందించి.. పిట్టలమెట్ట వైపు వాటిని మళ్లించారు. అయితే ఏనుగులు పంట పొలాల్లో సంచరించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి కోతల సమయం కావడంతో వారు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం గజరాజులు పిట్టలమెట్ట, నాగూరు గ్రామాల మధ్యలో సంచరిస్తున్నాయి. తక్షణమే వాటిని వేరే ప్రాంతాలకు తరలించేలా అటవీశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు , గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ అమ్మ కష్టం ఎవరికీ రాకూడదు

- అనారోగ్యంతో నాలుగు నెలల చిన్నారి మృతి
- రెండేళ్ల కిందట ఇదే విధంగా మొదటి బిడ్డ కన్నుమూత

8లో

తోటపల్లిలో భక్తుల సందడి

8లో

ఎన్‌సీఎస్ ఫ్యాక్టరీ ప్రాంగణంలోని
వెంకన్న ఆలయంలో చోరీ

- 5 తులాలు బంగారు ఆభరణాలు, 2 కేజీల వెండి సామగ్రి అపహరణ



8లో

ధర లేక దిగాలు

- ఒక్కో పుల్లదబ్బ రూ.2 మాత్రమే..
- ఆందోళనలో గిరిజన రైతులు



పుల్లదబ్బ పండ్లను సంచుల్లో నింపుతున్న గిరిజన రైతులు

సీతంపేట రూరల్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): సీతంపేట ఏజెన్సీలో అటవీ ఫలసాయాలకు గిట్టుబాటు ధర రావడం లేదు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఎంతో శ్రమించి.. తాము సేక రించిన ఫలసాయాలకు ఆశించిన ప్రతిఫలం రావడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఆదివారం సీతంపేట వారపు సంతకు పుల్లదబ్బ పండ్లను పెద్దఎత్తున తీసుకువచ్చారు. అయితే వ్యాపారులు కాయ సైజును బట్టీ ధర నిర్ణయించారు. చిన్నకాయ రూ.1, పెద్దసైజు కాయను రూ.2కి కొనుగోలు చేయడంతో రైతులు ఆవేదన చెందారు. పుల్లదబ్బ పంటకు కనీసం రవాణా చార్జీలు కూడా రావడం లేదని నౌగూడ గ్రామానికి చెందిన బాలరాజు, ఆనప, శంకర్రావు వాపోయారు. గత ఏడాది ఒక్కో పండు ధర రూ.10పైనే పలికిందని తెలిపారు. కానీ ఈ ఏడాది ధర పూర్తిగా పడిపోయిందన్నారు. నిల్వ చేసుకునే సదుపాయం లేక వ్యాపారులు, దళారులు చెప్పిన ధరకే పండ్లను విక్రయించాల్సి వస్తోందన్నారు. ఐటీడీఏ ఉన్నతాధికారులు స్పందించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

తొక్కిసలాట దురదృష్టకరం

- దుర్ఘటనపై వైసీపీ రాజకీయం అనైతిక చర్య
- మంత్రి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ జగదీశ్వరి

8లో

శ్లాబు పెచ్చులూడి..
గదులు కారిపోయి

- వర్షం కురిస్తే తడిసిపోతున్న రికార్డులు
- ఇదీ బొబ్బిలిలోని ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయం పరిస్థితి

రామతీర్థంలో తెప్పోత్సవం

7లో



బిల్లుల కోసం ఎదురుచూపు

- జూనియర్ కళాశాలలకు ఐదు నెలలుగా అందట్లే..
- ఇబ్బందుల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు

జియ్యమ్మవలస, నవంబరు2(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమల వుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి గత ఐదు నెలలుగా బిల్లులు అందడం లేదు. గౌరవ వేతనం కూడా మంజూరు కాకపోవడంతో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేసి కాలం నెట్టుకొస్తున్నారు. వాస్తవంగా ఈ పథకం 2025 జనవరి 4న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైంది. జిల్లాలో గరుగుబిల్లి మినహా అన్ని మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,288 మంది బాలురు, 2,202 మంది బాలికలు ఉన్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.8.57 చొప్పున ప్రభుత్వం వెచ్చిస్తోంది. దీంతో విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని నిర్వా హకులు అందిస్తున్నారు. ఇదిలా ఉండగా 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 48 మంది కుక్ కం హెల్పర్స్ (సీసీహెచ్) వండి వడ్డిస్తున్నారు. అయితే పథకం ప్రారంభం నాటి నుంచి ఏప్రిల్ వరకు నిర్వాహకుల ఖాతాల్లో ప్రతినెలా బిల్లులు జమయ్యేవి. కానీ కళాశాలలు పునఃప్రారంభం నాటి నుంచి అంటే జూన్ నుంచి అక్టోబరు వరకు బిల్లులు అందడం లేదు. దీంతో నిర్వాహకులు నానా అవస్థలు పడుతున్నారు. దుకాణదారుల (మిగతా 8వ పేజీలో...)



చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు

శ్లాబు పెచ్చులూడి.. గదులు కారిపోయి

- వర్షం కురిస్తే తడిసిపోతున్న రికార్డులు
- ఇదీ బొబ్బిలిలోని ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయం పరిస్థితి


శ్లాబ్ పెచ్చులూడుతున్న దృశ్యం

బొబ్బిలి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): బొబ్బిలిలోని సహాయ సాంఘిక సంక్షేమశాఖాధికారి(ఏఎస్‌డబ్ల్యూవో) కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. భవనానికి గల సిమెంట్ కాంక్రీట్ స్తంభాలు కిందిభాగాన పూర్తిగా దెబ్బతిన్నాయి. శ్లాబ్ పెచ్చు లుఊడి పడిపోతుండడంతో విధినిర్వహణలో ఉన్న సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. వర్షం కురిస్తే గదులన్నీ కారి పోతుండడంతో రికార్డులు తడిసిపోతున్నాయి.కనీస మరమ్మ తులకు నోచుకోకపోవడంతో ఏక్షణమైనా కూలిపోతుందోమో నని సిబ్బంది బిక్కుబిక్కుమని కాలంగడుపుతున్నారు.ఈ కార్యా లయం పరిధిలో బొబ్బిలి, రాజాం ప్రభుత్వ కళాశాలల బాల, బాలికల హాస్టళ్ల,రామభద్రపురం, బాడంగి, తెర్లాం, పెరుమాలి, గుళ్ల సీతారాంపురంలో తొమ్మిది వసతిగృహాలు, నాలుగు పోస్టు మెట్రిక్, ఐదు ప్రీమెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో తెర్లాం హాస్టల్‌మినహా మిగిలిన హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టారు. మొంథా తుపాన్ ప్రభావంగా ఇటీవల కురిసిన వర్షాలకు భ వనం మొత్తం కారిపోవడంతో రికార్డులు తడిసిపోయాయి. రికార్డులు, కంప్యూటర్లను భద్రపరచడానికి సిబ్బంది అవస్థలకు గురయ్యారు. భవనాన్ని ఖాళీచేసి కూల్చివేయాల్సిఉన్నా ప్రభు త్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాకపోవడం తో శిథిలావస్థకు చేరిన గదుల్లోనే నెట్టుకురావాల్సివస్తోంది. కాగా బొబ్బిలి ఏఎస్ డబ్ల్యూవో కార్యాలయం దుస్థితిపై ఉన్న తాధికారులకు నివేదిం చామని ఏఎస్‌డబ్ల్యూవో టి.సత్యనారాయణ తెలిపారు. వర్షం వస్తే కారిపోతుండడంతో రికార్డులు, కంప్యూటర్ వంటివి భద్ర పరుచుకోవడం కష్టంగా మారిందని చెప్పారు. కార్యాలయాన్ని వేరే చోటకు తరలించేందుకు అనుమతిఇవ్వాలని కలెక్టరును అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.


వర్షానికి తడిసిపోయిన రికార్డులు

కొండకరకాంలో సామాజిక తనిఖీ

విజయనగరం రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కొండకరకాంలో మొంథా తుఫాన్ వల్ల కలిగే నష్టానికి సంబంధించి అధికారులు రూపొందించిన నివేదికపై ఆదివారం సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజి క తనిఖీ బృంద సభ్యులు సభ నిర్వహించి పంట నష్టం జాబితాలపై రైతులకు వివ రించారు. కార్యక్రమంలో ఏవో ఎ.శ్రీనివాస రావు, కొండకరకాం గ్రామ వ్యవసాయ సహాయకురాలు కవిత పాల్గొన్నారు.

పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక

జిల్లా వ్యవసాయాధికారి ద్వారా పంట నష్టం నివేదిక ప్రభుత్వానికి అందజేయను న్నట్లు ఏవో శ్రీనివాస్ తెలిపారు.మొంథా తుఫాన్ ప్రభావంతో విజయనగరం మం డలంలోని 14.48 ఎకరాల్లో 14 మంది రైతు ల పంటకు నష్టంవాటిల్లిందని ఏవో చెప్పా రు.కొండకరకాంలో తొమ్మిది మంది రైతు లకు చెందిన 9.5ఎకరాల్లో వరి, గుంకలాం లో ఐదుగురి రైతులకుచెందిన 4.98 ఎకరా ల్లో పంటనష్టం జరిగిందని తెలిపారు.

గంట్యాడలో వర్షం

గంట్యాడ నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) గంట్యాడలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రం గా ఉండగా రాత్రి ఒక్కసారి వర్షం కురి సింది. అయితే ఇప్పటికే తుఫాన్ వల్ల వర్షా లకు పంటలుదెబ్బతినగా, మళ్లీవర్షం కురు వడంతో రైతులు కలవరపడుతున్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు

విజయనగరం టౌన్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన క్రీడాకారులు పల్నాడు జిల్లా నరసరావుపేటలో సోమ వారం నుంచి జరగనున్న అండర్-17 బా లుర రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొ ననున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి గోపాల్ తెలిపారు. ఆదివారం విజయనగరంలో విలేకరులతో మాట్లాడు తూ ఈ పోటీలకు కోచ్‌గా బోరబంద పీడీ సీతారాం వ్యవహరిస్తారని చెప్పారు.

ఒంటరి వృద్ధులకు సాయం

కొత్తవలస, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుమ్మికాపల్లి పంచాయతీ వినాయకనగర్‌లోగల ఫర్‌దిపీపుల్ చారిట బుల్ ట్రస్టుద్వారా ఒంటరిగా నివాసముం టున్న 45 మంది వృద్ధులకు 12 రకాల ని త్యావసరాలను పంపిణీ చేశారు. కొత్తవల సకు చెందిన లెంకరాజు,సౌజన్య దంపతు లు, 20 మందికి, వ్యాపారవేత్త గోపి వైద్యు డు చంద్రశేఖర్, పదవీ విరమణ చేసిన రైల్వే ఉద్యోగి 25 మందికి నిత్యావసరాల ను పంపిణీ చేశారు. ఒంటరిగా నివా సముంటున్న వృద్ధులకు సాయం చేయా లనే కోరిక ఉన్నా నేరుగా చేయలేనివారు తమ ట్రస్టు ద్వారా అందిస్తామని ట్రస్టు చైర్మన్ వి.హరికుమార్ తెలిపారు.

తాగునీటి వనరుల్లో క్లోరినేషన్

ఎస్.కోట రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దారపర్తి పంచా యతీగిరిశిఖర గ్రామాల ప్రజలు ఆరోగ్యప రమైన జాగ్రత్తలు పాటించాలని పం చాయతీ కార్యదర్శి రామునాయుడు కోరా రు.ఆదివారం పంచాయతీ పరిధిలో గ్రా మాల్లో సచివాలయ సిబ్బంది తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయించారు.

పార్కింగ్ చార్జీలు తగ్గించాలి

విజయనగరం టౌన్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): విజయనగరం రైల్వేస్టేషన్ లో వాహనాల పార్కింగ్ చార్జీలు అధికంగా వసూలు చేస్తుండడంతో తగ్గించాలని పలు వురు వాహనచోదకులు కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే అదితిగజపతిరాజుకు సమస్యను పలువురు వివరించారు. నిర్ణయించిన రుసుములకన్నా అధికంగా వసూలు చేస్తు న్నారని ఆమెకు తెలియజేశారు. కాగా భార త్-సౌతాఫ్రికా మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు ఆదివారం అశోక్ బంగ్లాలో ఎమ్మెల్యే అదితి గజపతి రాజు బిగ్ స్ర్కీన్ ఏర్పాటుచేయించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆమె మ్యాచ్‌ను వీక్షించారు.

గణిత ప్రతిభా పరీక్షకు 21 మంది ఎంపిక

రేగిడి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మం డలంలో సంకిలి హైస్కూల్‌లో ఆదివారం సిక్కోలు గణితసంఘం ఆధ్వర్యంలో మండ లస్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహిం చారు. 12 హైస్కూల్‌కు చెందిన 8,9,10 తరగతులకు సంబంధించి 132 మంది విద్యార్థులు పోటీపడ్డారు. వీరిలో తరగతి ఏడుగురు చొప్పున 21మందిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వచ్చేనెల 23న రాజాంలో జిల్లా స్థాయి గణిత ట్యాలెంట్ టెస్టు నిర్వహిస్తు న్నట్లు, మండలస్థాయిలో ప్రతిభ ప్రదర్శిం చినవారు ఈ టెస్టుకు అర్హులని నిర్వాహక టీచర్లు శివకుమార్, రవికిరణ్ తెలిపారు.

ఆలయాల్లో పటిష్ఠ చర్యలు

- విజయనగరం ఎమ్మెల్యే అదితిగజపతిరాజు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

విజయనగరం రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లాలోని కాశీ బుగ్గలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతిచెందిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం ఆలయాల్లో పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు నిర్ణయించిందని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చెప్పారు. ఆదివారం విజయనగరంలోని టీడీపీ కార్యా లయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాశీబుగ్గలో ప్రైవేటువ్యక్తులు ఆధీనంలో ఉన్న ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా లేకపోవడం, భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో ఈ సంఘటన జరిగిందన్నారు. మరణించిన వ్యక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. రెండు లక్షలు కలిపి మొత్తం రూ.17లక్షలు ఇచ్చేందుకు నిర్ణయం జరిగిందన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు కర్రోతు నర్సింగరావు, గంటా రవి, గంటా పోలినాయుడు, కంది మురళీనాయుడు, అనురాధబేగం పాల్గొన్నారు.

తుఫాన్‌పై జగన్ వ్యాఖ్యలు తగవు

- శృంగవరపుకోట ఎమ్మెల్యే లలితకుమారి


మాట్లాడుతున్న లలితకుమారి

లక్కవరపుకోట, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు వల్లే మొంథా తుఫాన్ వచ్చిందనడం వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని అజ్ఞానా నికి నిదర్శనమని, అటువంటి వ్యాఖ్య లు తగవని శృంగవరపుకోట ఎమ్మెల్యే లలితకుమారి హితవుపలికారు. ఆది వారం లక్కవరపుకోటలో ఆమె విలేక రులతో మాట్లాడుతూ జగన్‌ను చూసి రాబందులు కూడా సిగ్గుపడుతున్నాయన్నారు. తుఫాన్‌లో శవ రాజకీయాలు చేయ డానికి శవాలు దొరక్కపోవడంతో ఏమి చేయాలో పాలుపోవడం లేదన్నారు. జగన్ తండ్రి శవాన్నే అడ్డుపెట్టుకుని రాజకీయాల్లోకి వచ్చి బాబాయ్‌ను చంపి మరింత శవరాజకీయాలకు పదును పెట్టాడని విమర్శించారు. కాశీబుగ్గ ఘటనలో ప్రభుత్వం ఒక్కో మృతుని కుటుంబానికి రూ.17లక్షలు, గాయపడిన వారికి రూ.3.5 లక్షలు కేటాయించి న్యాయం చేసిందన్నారు. మద్యం దొంగలు ఒక్కక్కరూ దొరు కుతున్నా రని అంతిమ దొంగ చాలాపెద్దవాడిని త్వరలోనే పెద్దదొంగ దొరికిపోతాడని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, కొట్యాడ రమణమూర్తి, జి.దేముడు, ఎం.వాసు, సత్తిబాబు పాల్గొన్నారు.

ఇంజనీర్‌కు మొంథా ఫైటర్ అవార్డు

విజయనగరం దాసన్నపేట, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో ఇటీవల సంభ వించిన మొంథాతుఫాన్ సమయంలో విజయనగరం డివిజన్ పరిధిలోని తాటిపూడి, ఆంధ్ర జలాశయాల్లో వరద ఉధృతి తగ్గించేందుకు కృషి చేసిన జలవనరులశాఖ కార్యనిర్వాహక ఇంజనీరు ఎం.వెంకటరమణకు మొంథా ఫైటర్ అవార్డు లభించింది. ఈమేరకు సన్మాన పత్రాన్ని సీఎం నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అం దుకున్నారు. జలాశయాల్లో ఉధృతిని తగ్గించి పంట పొలాలు మునగకుండా ఉండ డానికి సకాలంలో రిజర్వాయర్ గేట్లు ఎత్తించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా కృషి చేసినందుకు మొంథా ఫైటర్ అవార్డు లభించింది. వెంకట రమణను ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు అభినందించారు.

వైసీపీ అసత్య ప్రచారం మానుకోవాలి

- మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు


పూసపాటిరేగ: మాట్లాడుతున్న కర్రోతు బంగార్రాజు

పూసపాటిరేగ, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కాశీబుగ్గ ఘటనపై వైసీపీ అసత్య ప్రచారం మానుకోవాలని మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి కర్రోతు బంగార్రాజు కోరారు. ఆదివారం భోగాపురం మండలంలోని పోలిప ల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కాశీబుగ్గలోని వేంకటేశ్వరాలయంలో జరిగిన తొ క్కిసలాటలో భక్తులు ప్రాణాలుకోల్పోవడం బాధాకరమనితెలిపారు.ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడంతోపాటు క్యూ లైన్లతను క్రమబద్ధీకరించి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునేలా చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ విషయంపై వైసీపీ నాయకులు రాజకీయాలు చేయడం సబబుకాదన్నారు. సమావేశంలో భోగాపురం మండలపార్టీ అధ్యక్షులు కర్రోతు స త్యన్నారాయణ, నాయకులు సువ్వాడ రవిశేఖర్, కంది చంద్రశేఖర్, పతివాడ అప్ప లనారాయణ, ఆకిరి ప్రసాదరావు, మహంతి శంకరరావు, రాజారావు పాల్గొన్నారు.

శవరాజకీయాలు సిగ్గుచేటు: కోండ్రు

రాజాం,నవంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తప్పులేకుండా జరిగే ప్రమాదాలకు కూడా వైసీపీ నాయకులు శవరాజకీయాలు చెయడం సిగ్గుచేటని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఒకప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. కాశీబుగ్గలోని వేం కటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట దురదృష్టకరమని పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అంబులెన్స్‌లో సిబ్బం దిని పక్కకు తోసేసి మరీ ఫోటోషూట్ చేస్తూ ప్రభుత్వం వైఫల్యమని చెప్పడానికి ఆరాటపడిన విధానం వైసీపీ నీచరాజకీయాలకు నిదర్శనమన్నారు. రోడ్డు ప్రమా దంలో మరణించిన పాస్టర్ ప్రవీణ్ మృతిని కూడా మతానికి ముడిపెట్టారన్నారు, కర్నూలులో బస్సు ప్రమాదంలో 20 మంది చనిపోతే కనీసం మానవత్వం లేకుండా విషప్రచారం వైసీపీ నేతలు చేశారని ఆరోపించారు.

రామతీర్థంలో తెప్పోత్సవం


తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నెల్లిమర్ల, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): రామతీర్థంలోని శ్రీరామస్వామి ఆలయంలో గల రామకోనేరులో ఆదివారం రాత్రి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రాతఃకాలార్చన, బాలభోగం, యాగశాలలో సుందరకాండ హావనం, ఉత్సవమూర్తులకు నిత్యకళ్యాణం నిర్వహించారు.ఆషాఢశుద్ధ ఏకాదశి మొదలు కార్తీక ఏకాదశి వరకు చాతు ర్మాసదీక్షలో మహావిష్ణు యోగనిద్రలో ఉండి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు స్వామివారు మేల్కొని ద్వాదశి నాడు క్షీరసముద్రంలో దేవతలకు దర్శనం ఇస్తారు. దీనిని పురస్క రించుకొని ప్రతి ఏటా కార్తీకశుద్ధ ఏకాదశి నాడు రామతీర్థంలో శ్రీరామస్వామి వారు చాతుర్మాసా దీక్షలో యోగనిద్ర నుంచి మేల్కొని ద్వాదశి నాడు శ్రీరామస్వామివారు ఆల యం పుష్కరినిలో తెప్పోత్సవంలో భక్తులకు కనువిందు చేస్తారు. కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నెల్లిమర్ల పోలీసులు, మత్స్యశాఖసిబ్బంది పర్యవేక్షించారు. ఆలయ అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, కిరణ్‌కుమార్, సుదర్శనం పవన్‌కు మార్, రాంగోపాల్ తదితరులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

శివాలయాల్లో ద్వాదశి పూజలు

విజయనగరం రూరల్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): విజయనగరంలోని అన్ని శివాల యాల్లో ద్వాదశి పూజలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఏకాదశి పూజలు నిర్వహించిన భక్తులు ఉపవాస దీక్షచేశారు. ఆదివారం ద్వాదశి పురస్కరించుకుని దీక్ష విరమించారు. అయ్యకోనేరు దక్షిణ గట్టులోఉన్న ఉమామహేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు, క్షీరాబ్ది ద్వాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ అధ్యక్షుడు అయ్యగారి శ్రీనివా సరావు ఆధ్వర్యంలో అర్చకులు మురిపాక శ్రీనివాస శర్మ పూజలు నిర్వహించారు.

ఆలయాల వద్ద బందోబస్తు

గజపతినగరం, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): గజపతినగరంలోని బజారు సెంటర్‌లో గల వేంకటేశ్వర ఆలయం, సీతారామగ్రూపు దేవాలయం, మరుపల్లిలో శివాలయం వద్ద శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఘటన నేప థ్యంలోపోలీసులుబందోబస్తు ఏర్పాటుచేశారు.స్థానిక సీఐ రమణ ఆదేశాలమేరకు ఎస్ఐ కిరణ్‌కుమార్‌నాయుడు సిబ్బంది సహాయంతో ఆలయాల వద్ద నిఘా ఏర్పాటు చేప ట్టారు.కార్తీక రెండోసోమవారం పురస్కరించుకుని శివాలయాల వద్ద భక్తులు క్యూలైన్ లోఉండి దర్శనంచేసుకోవాలని సీతారామగ్రూపు దేవాలయాల ఈవో శ్రీరామ్ తెలిపారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి జయంత్యుత్సవాలు

విజయనగరం దాసన్నపేట, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి):విజయనగరంలో పోతులూ రి వీరబ్రహ్మేంద్రస్వామి జయంత్యుత్సవాలు నిర్వహించారు.ఈమేరకు ఆదివారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుటగల విగ్రహం వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో సిద్ధాంతి ఓంకారాచారి, లక్కోజు అప్పలరాజు, ఎం.వరహాచారి, వేముల సురేష్, ఐ శేఖర్, ఎ సోమరాజు, ఎం శ్రీను, శంకరరావు, బాబ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తాచాటిన క్రీడాకారులు

నెల్లిమర్ల, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): నెల్లిమర్ల, విజయనగరం ప్రాంతాలకు చెందిన ఎనిమిది మంది క్రీడాకారులు ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో బుల్లయ్య కాలేజీ మైదానంలో యూనివర్సిటీ అంతర కళాశాలల స్థాయిలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటారు.వీరిలో ఎస్.పల్లవి, టి.లావణ్య, ఎ.యశశ్రీ, ఆర్.రాంబాబు, ఎ.లికిత ఐదు స్వర్ణ పతకాలు, జి.శ్రావణి, జి.కిరణ్‌కుమార్‌లు రెండు రజత పతకాలు సాధించా రు. ఈమేరకు వీరిని టీడీపీనాయకుడు సువ్వాడ రవిశేఖర్ అభినందించారు. వీరంతా కోచ్ చల్లా రాముతో కలిసి ఆదివారం రవిశేఖర్‌ను కలిశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక


సమావేశం నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులు

రాజాం రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): తాము చదువుకున్న ప్రభుత్వోన్నత పాఠశాల,జూనియర్ కళాశాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న సామా జిక కార్యక్రమాలను భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తామని ఓల్డ్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ (1979-89) గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు, కార్యదర్శి పీఎల్ఎన్ రాజు, కొత్తా సాయి ప్రశాం త్‌కుమార్, బీవీ అచ్యుతకుమార్ ప్రకటించారు. ఆదివారం రాజాంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి హాజరైన మిత్రబృందం సమావేశమయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడు తూ ఇప్పటివరకూ ప్రభుత్వోన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఆర్థికంగా వెనుక బడిన విద్యార్థులకు పుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు,యూనిఫారాలతో పాటు భవనాల మర మ్మతులు, రక్షితనీటి సరఫరా, పేదవిద్యార్థులకు పరీక్షఫీజులు చెల్లింపు తదితర అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వోన్నత పాఠశాలలో రూ. నాలుగు లక్షలతో మైత్రి వేదికను నిర్మించినట్లు తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గట్టి పాపారావు, వీఎల్.భాను, ఆర్‌వీజీఎన్.మురళీకృష్ణ, వావిలపల్లి శ్రీనివాసరావు, ఇద్దుం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకూ పోరాడుతాం


నిరసన తెలియజేస్తున్న నిర్వాసితులు

ఎస్.కోట రూరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): న్యాయం జరిగే వరకూ పోరాడుతా మని జిందాల్ నిర్వాసితులు తెలిపారు. జిందాల్ పరిశ్రమ తమను మోసం చేసి భూమి సేకరించిందని వాపోయారు. 18 ఏళ్లుగా పరిశ్రమ ఏర్పాటుచేయకుండా తమను నిలువున ముంచేశారని ఆరోపించారు.ఈవిషయంపై 135రోజులుగా శాంతియుత పోరా టం చేస్తుంటే ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. ఆదివారం బొడ్డవరలో రిలేదీక్ష శిబిరంలో వారు మాట్లాడుతూ కాశీబుగ్గలో భక్తుల ప్రాణాలు పోయాయంటే ఆగమేఘా ల మీద మంత్రులు వెళ్లారని తెలిపారు. బాధితులకు ధైర్యంచెప్పి వారికి వైద్యసేవలు అందించి ప్రభుత్వ పరంగా పరిహారం ప్రకటించి అండగా నిలిచారని చెప్పారు.అయితే తమ భూములు పోయాయని గల్లీనుంచి ఢిల్లీదాక నిరసనలు చేస్తున్న ఎందుకు పట్టిం చుకోలేదని ప్రశ్నించారు.

తవ్వారు.. వదిలేశారు

- బొద్దాం పాఠశాల ఆవరణలో గొయ్యితో అవస్థలు


పాఠశాల ఆవరణలో కప్పని గొయ్యి

రాజాం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి):మండలంలోని బొద్దాం జడ్పీపాఠశాల ఆవరణలో గొయ్యి వల్ల విద్యా ర్థులు అవస్థలకు గురవుతున్నారు. జడ్పీ పాఠశాల ఆవరణలో తాగునీటి పథకం పైప్ లైన్ మరమ్మతుల కోసం గొయ్యి తవ్వారు. దీనిని పూడ్చాలని పలుసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయలు, గ్రామస్థులు, విద్యార్థులు ఆవే దన వ్యక్తంచేస్తున్నారు. అటుగా విద్యార్థులు ఆడుకోవ డానికి వెళ్తుంటారని, ఇప్పటికైనా అధికారులు గొయ్యిని పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెం దారు. దీంతో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది.

పింఛన్ డబ్బులు తీసుకోవడానికి వచ్చి..

గంట్యాడ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి):మండలంలోని వసాది -కొత్తవెల గాడ జంక్షన్ కూడలిలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తవెలగాడ గ్రామానికి చెందిన సీహెచ్ దాలినాయుడు (70) మృతి చెందా డు. గంట్యాడ ఎస్ఐ సాయికృష్ణ, స్థానికుల కథనం మేరకు.. దాలినాయుడు పింఛన్ డబ్బులు తీసుకోవడానికి విశాఖ నుంచి కొత్తవెలగాడకు వచ్చాడు. తిరిగి తన కుమారుడు వద్దకు వెళ్తున్నాడు.వసాది -కొత్తవెలగాడ జంక్షన్‌లో విజయనగరం నుంచి ఎస్.కోట వైపు వెళ్తున్న ఆర్టీసీబస్సు ఆగిఉంది. ఈక్రమంలో దాలినాయుడు బస్సు దాటే ప్రయత్నంచేశాడు. డ్రైవర్ చూసు కోకుండా బస్సు ముందుకునడపడంతో చక్రం కింద దాలినాయుడు పడి పోయాడు. దీంతో తల నుజ్జునుజ్జుకావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. దాలినాయుడు కోడలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

వెనుక డోర్ నుంచి ఎక్కుతుండగా...

కొత్తవలస, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): సిటీ బస్సు కింద పడి ఓ యువ కుడు ఆదివారం మృతిచెందాడు. సీఐ షణ్ముఖరావు కథనం మేరకు... కొత్త వలస ఆర్టీసీకాంప్లెక్స్ నుంచి విశాఖ వెళ్తున్న 68కె సిటీ బస్సును కొత్తవలస జంక్షన్‌లో వెనుక డోర్ నుంచి ఎక్కుతుండగా జారిపోయి, ప్రమాదవసాత్తు వెనుక చక్రం కిందపడి మృతిచెందాడని తెలిసింది. ఆర్టీసీ సిబ్బంది మాత్రం ఎక్కుతుండగా జారిపడలేదని, వెనుకచక్రం కింద పడినట్టు పోలీసులకు తె లియజేశారు. జంక్షన్‌లో ఉన్న సీసీపుటేజీలను పరిశీలించిన తర్వాత చర్యలు ఎలా తీసుకోవాలో నిర్ణయించనున్నారు. మృతుడు అసోం రాష్ట్రానికి చెందిన 31 ఏళ్ల వ్యక్తిగా గుర్తించారు. రెండురోజుల కిందట కొత్తవలస రైల్వేస్టేషన్‌లో దిగిపోయి తిరుగుతున్నాడు. మృతిచెందిన యువకుడి సమాచారాన్ని అసోం పంపించారు. మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమి త్తం ఎస్.కోట సీహెచ్‌సీకి పంపించారు.ఈమేరకు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని యువకుడు..


శివాజీ(ఫైల్)

కవిటి/దత్తిరాజేరు, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లాలోని కవిటి మండలంలోగల జగతి గ్రామ సమీపంలోని రోడ్డుమలుపులో విద్యుత్‌స్తంభానికి ద్విచక్ర వాహనం ఢీకొని గొటివాడ శివాజీ(25) శనివారంరాత్రి మృతిచెందాడు.పోలీసులకథనం మేరకు.. విజయనగరం జిల్లాలోని దత్తిరాజేరు మండలంలోగల పెద్దమానాపురానికి చెందిన జి.శివాజీ ఓ గ్యాస్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. కొత్తపుట్టుగ,లండారిపుట్టుగ పంచా యతీ పరిధిలోని గృహావసరాలకు వినియోగించే కనెక్షన్లను పరిశీలించి నివేదిక ఇస్తుంటాడు.శనివారంరాత్రి తోటి సిబ్బంది వద్ద ద్విచక్ర వాహనం తీసుకుని కవిటి వస్తుండగా స్తంభానికి ద్విచక్రవాహనం ఢీకొంది.ఈ ప్రమాదాన్ని ఆదివారం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. శివాజీ బాబాయి జి.చిన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎ.ప్రకాశరావు తెలిపారు. మృతుడికి తల్లి మేరమ్మ, తండ్రి దాసు, అన్నయ్య ఉన్నారు. చేతికంది వచ్చిన కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీటిపర్యాంతమ య్యారు.పెదమానాపురంలో విషాదచాయలు అలముకున్నాయి.

మద్యంకోసం డబ్బులు ఇవ్వలేదని ఆత్మహత్య


సతీష్(ఫైల్)

బొండపల్లి,నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని రోళ్ల వాకలో మద్యం తాగడానికి డబ్బులుఇవ్వలేదని మనస్థాపా నికి గురైన ఓ వ్యక్తి ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ యు.మహేష్ కథనం మేరకు.. నెల్లిమర్ల మండలం లోని చంద్రంపేటకు చెందిన బెల్లాన సతీష్ (32) బొండపల్లి మండలంలోని రోళ్లవాకగ్రామానికి చెందిన శాంతిని వివాహం చేసుకున్నాడు. మద్యానికి బానిసైన సతీష్ నిత్యం మద్యం సేవించి పనికివెళ్లకుండా డబ్బులకోసం భార్యను వేధిస్తున్నాడు.ఆదివారం ఉద యంరోళ్లవాకలో వచ్చి మద్యం తాగేందుకు డబ్బుల కోసం భార్యను వేధించా డు. ఆమె డబ్బులు లేవని చెప్పడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించాడు.రోళ్లవాక గ్రామానికి సమీపంలో అపస్మారక స్థితిలో పడిపోవడం తో స్థానికులు గుర్తించారు.సతీష్ భార్య శాంతి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశారు.మృతదేహాన్ని పంచనామానిమిత్తం జిల్లాకేంద్రాసుపత్రికి తరలించారు.

అప్పులు బాధపడలేక ఒకరు..

కొత్తవలస, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): అప్పులు బాధపడలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. కొత్తవలస పంచాయ తీ పరిధిలోగల అడ్డూరివానిపాలెం సమీపంలోఉన్న రాయల్‌మైండ్ సిటీలో ఎల్లపు హేమ సింహ రాఘవేంద్రరావు (35) తండ్రితో కలిసి నివాసముంటు న్నాడు. సివిల్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న రాఘవేంద్రరావుకు అప్పులు ఎక్కు వకావడంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా సతమతమవుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం కుటుంబసభ్యులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఆదివారం గుర్తించి తండ్రి సత్యనారాయణ పోలీ సులకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు సీఐ షణ్ముఖరావు కేసు నమోదు చేసి దర్యాప్తునిమిత్తం ఏఎస్ఐ జనార్దనరావుకు అప్పగించారు. ఆదివారం శ వ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శృంగవరపుకోట సీహెచ్ సీకి తరలించారు. కేసు దర్యాప్తుచేస్తున్నారు.

మృతుడి వివరాలు లభ్యం

బొండపల్లి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి):మండలంలోని గొట్లాంలో గుర్తుతెలి యని వ్యక్తి కోనేటిలో పడి మృతిచెందగా ఆయన వివరాలు లభ్యమైనట్లు ఎస్ఐ యు.మహేష్ తెలిపారు.గ్రామానికి చెందిన తాళ్లపూడి రామచంద్రరావు (45)గా స్థానికులు గుర్తించారు. రామచంద్రరావుకు భార్య వరలక్ష్మి, కుమా రుడు గణేష్, కుమార్తె మౌనిక ఉన్నారు.కొంతకాలంగా మతిస్థిమితం లేకపోవ డంతో అనారోగ్యంపాలయ్యాడు. దీంతో రెండు రోజులుగా ఈ వ్యక్తి కానరాక పోవడంతో పరిసర ప్రాంతాల్లో గాలించగా మృతదేహాన్ని గుర్తించారు.

కూలిన వంతెనలోకి జారిపడిన ట్రాక్టర్

సంతకవిటి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి):మండలంలోని సాయన్నగెడ్డపై కొం డగూడెం వద్ద గతంలో కూలిపోయిన వంతెనపై నుంచి ట్రాక్టర్ శనివారం జారిపడపోవడంతో పెనుప్రమాదం తప్పింది. రెండు నెలల కిందట సాయన్న గెడ్డపై ఉన్న వంతెన కూలిపోయింది. ఈనేపథ్యంలో వంతెనకు ఒక వైపు నుంచి ఉన్న పైకప్పు నుంచి కొద్దిరోజులుగా ఇసుక ట్రాక్టర్లు రాకపోకలు సాగి స్తున్నాయి. శనివారం రాత్రి ఓ ట్రాక్టర్ వంతెన కూలిపోయిన చోట లోపలికి జారిపోయింది. దీంతో డ్రైవర్‌కు పెను ప్రమాదం తప్పింది. విషయం తెలి సిన వెంటనే సంతకవిటి తహసీల్దార్ బి.సుదర్శనరావు స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేసి వంతెనపై రాకపోకలు చేయకుండా నియంత్రించారు.

రేపు పైడిమాంబ ఆలయం వద్ద మహా అన్నదానం

విజయనగరం కల్చరల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): విజయనగరం లోని పైడిమాంబ ఆలయం వద్ద మంగళవారం మహా అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించనున్నారు. సిరిమానోత్సవ కార్యక్రమాలు విజయవం తంగా ముగిసిన నేపథ్యంలో ఏటా కార్తీకమాసంలో అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించడం అనవాయితీగా వస్తోందని ఆలయ వర్గాలు తెలిపాయి.

కోతకు గురై.. గోతులు ఏర్పడి

- ఇదీ కల్లేపల్లి- సీతాగొర్లెవానిపాలెం రోడ్డు పరిస్థితి


కోతకు గురైన సీతాగొర్లెవానిపాలెం రోడ్డు

లక్కవరపుకోట, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లేపల్లి- సీతాగొర్లెవానిపాలెం రహదారి అధ్వా నంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏడేళ్ల కిందట టీడీపీ ప్రభుత్వం హయాంలో వేసిన గ్రావెల్, క్రషర్ హాట్ మిక్స్ కొట్టుకుపోయింది. దీంతో పెద్దపెద్ద గోతులు ఏర్పడడమే కాకుండా రోడ్డు కోతకు గురయ్యిం ది.దీంతో చీకటిపడిన తర్వాత ఈ మార్గంలో రాకపోకలు సాగించే ద్విచ క్రవాహనచోదకులు అవస్థలకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తిచేసి నలభై ఏళ్లనాటి కల నెరవేరుస్తామని ఎమ్మెల్యే లలితకుమారి హామీ ఇచ్చారు. అయితే కార్యరూపందాల్చలేదని కల్లేపల్లి, సీతాగొర్లెవానిపాలెం, పూడివాని పాలెం, లింగంపేట, మార్లాపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భక్తుల భద్రతకు భరోసా కల్పిస్తారా?

(ఐదో పేజీ తరువాయి)

మల్లికార్జునస్వామి ఆలయం, మక్కువలో శాంతేశ్వరం తదితర ఆలయాల వద్ద భద్రత ఏర్పాట్లు చేసినట్టు రూరల్ సీఐ పి.రామకృష్ణ చెప్పారు. భక్తులు కూడా సహకరించాలని కోరారు.

పెద్దదిమిలిలో..

భామిని, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కార్తీక రెండో సోమవారం సందర్భంగా పెద్దదిమిలిలో ఎండల మల్లికార్జున స్వామి ఆలయానికి సుమారు రెండు వేల మంది భక్తులు వస్తారని కమిటీ అంచనా వేస్తోంది. ఈ మేరకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నారు. దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు బత్తిలి ఎస్ఐ జి.అప్పారావు తెలిపారు.

ఉమారామలింగేశ్వరాలయంలో భారీ గేట్లు

పాలకొండ: పాలకొండ ఉమారామలింగేశ్వరాలయంలో భారీ గేట్లు ఏర్పాటు చేశారు. ఉమా గోకర్ణేశ్వరస్వామి, సదాశివుని, భీమలింగేశ్వర ఆలయాల్లోనూ భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లు చేసినట్లు ఈవో శివకేశవరావు తెలిపారు.

బిల్లుల కోసం ఎదురుచూపు

(5వ పేజీ తరువాయి)

నుంచి అప్పు రూపంలో అవసరమైన సరుకులు తీసుకుని వంటలు చేస్తున్నారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రిన్సిపాళ్లు పర్య వేక్షిస్తుండగా.. బిల్లులు విడుదల మాత్రం పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికా రులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ చూపాలని వంట నిర్వాహకులు కోరుతున్నారు. దీనిపై డీఐఈవో వై.నాగేశ్వరరావును వివరణ కోరగా.. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఏ నెలకు ఆ నెల బిల్లు ప్రపోజల్స్ పాఠశాల విద్యాశాఖ అధికారికి పంపిస్తున్నాం. నిధులు విడుదల కోసం ఎదురు చూస్తున్నాం.' అని తెలిపారు.

తోటపల్లిలో భక్తుల సందడి




వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

గరుగుబిల్లి, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రలోని చిన్నతిరుపతిగా ప్రసిద్ధిగాంచిన తోటపల్లి శ్రీవెంకటేశ్వర, కోదండరామ స్వామి దేవస్థానాలకు ఆదివారం కార్తీక శుద్ధ ద్వాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో తోటపల్లిలో సందడి నెలకొంది. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో బి.శ్రీనివాస్‌తో పాటు దేవస్థానం అభివృద్ధి సేవా ట్రస్ట్ ప్రతినిధులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఉచిత ప్రసాదాలతో పాటు అన్నసమారాధన నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో ద్వాదశి పూజలు



దీపారాధన చేస్తున్న మహిళలు

పాలకొండ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నక్కలపేటలోని లలితా మహా త్రిపుర సుందరి సమేత అమృత మృత్యుంజయస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి చిలుకల ద్వాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తులసి దా త్రీ సమేత లక్ష్మీనారాయణస్వామివారి పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు. ప్రధాన అర్చకులు శరత్‌బాబు ఆధ్వర్యంలో అర్చకులు అనంత్, ఆకాశ్ తదితరులు వేద మంత్రాలతో కార్యక్రమం చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపారాధన చేశారు.

రైతులకు అసౌకర్యం కలగనీయం

గరుగుబిల్లి, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రైస్ మిల్లుల జిల్లా ప్రతినిధులు బూరాడ రామ్మోహనరావు, అక్కేన మధుసూదనరావు తెలిపారు. ఆదివారం గరుగుబిల్లిలో వారు విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టిందన్నారు. క్వింటా సాధరణ రకానికి రూ. 2,369, గ్రేడ్-ఎకు రూ. 2,389 ధర నిర్ణయించిందన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అందించిన 24 గంటల్లోగా రైతుల ఖాతాల్లో మొత్తాలు జమ అవుతాయన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు లోబడి ధాన్యం విక్రయిస్తే శత శాతం మద్దతు లభించేలా సహకారం అందిస్తామన్నారు. రైతులు మోసాల బారిన పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కే ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు.

జాతీయ క్రీడలకు పాలకొండ విద్యార్థి



అభిషేక్

పాలకొండ, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా పలమనేరులో నిర్వహించిన వాలీబాల్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో అండర్ -19 విభాగంలో పాలకొండ నగర పంచాయతీ కస్పావీధికి చెందిన యామల అభిషేక్‌కుమార్ ప్రతిభ చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. అభిషేక్ ప్రస్తుతం విశాఖపట్నం వాలీబాల్ సాయి అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. విశాఖపట్నం ఏవీఎన్ జూనియర్ కాలేజ్‌లో చదువుతూ వారి తరపున వాలీబాల్ టోర్నమెంట్‌ల్లో పాల్గొని జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ పోటీలకు ఎంపికైన గోల్డ్‌మెడల్ సాధించిన అభిషేక్‌ను పాలకొండ వ్యాయామ ఉపాధ్యాయులు వడమ పుష్పనాథం, ఎస్.వెంకటరమణ, రాములు, పద్మరాజు తదితరులు అభినందించారు.

ఆగని అక్రమ నిర్మాణం



పనులు జరుగుతున్న దృశ్యం

గరుగుబిల్లి, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): తోటపల్లి శ్రీవెంకటేశ్వర దేవస్థానం ఆవరణలో అక్రమ నిర్మాణం ఆగని పరిస్థితి నెలకొంది. దేవస్థానానికి దాతలు ఇచ్చిన స్థలంలో తోటపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి నిర్మాణాలు చేపడుతుండటంతో స్థల దాతలు తామాడ సరళ, దుర్గారావు గతంలో కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో పార్వతీపురం డివిజనల్ పంచాయతీ అధికారి, సచివాలయ కార్యదర్శి నిర్మాణం పనులు నిలుపుదల చేయించాలని దేవస్థానం విశ్రాంత ఈవో మార్కొండ సీతంనాయుడుకు రెండు ధపాలు నోటీసులు అందించారు. అయినప్పటికీ నిర్మాణాలు నిలపక పోవడంతో స్థల దాతలు ఆవేదన చెందుతున్నారు. ఆరు నెలల సమయంలో మూడుసార్లు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని వారంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సి ఉంది.

తొక్కిసలాట దురదృష్టకరం

● దుర్ఘటనపై వైసీపీ రాజకీయం అనైతిక చర్య

● రాష్ట్ర మంత్రి సంధ్యారాణి



మంత్రి సంధ్యారాణి



ప్రభుత్వ విప్ జగదీశ్వరి

సాలూరు, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రాణాలు కోల్పోవడం మనసును కలిచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరలో కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అత్యవసర సేవలను అందించిందన్నారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించే చర్యలు చేపట్టి తగిన వైద్యసేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లు చేసిందన్నారు. ఆలయ నిర్వాహకులు ప్రభుత్వ యంత్రాంగానికి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, భారీ జనసందోహం ఉన్నప్పటికీ అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం ప్రమాదానికి ప్రధాన కారణమన్నారు. అయితే ఈ ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం వైసీపీ ఉపయోగించుకునే ప్రయత్నాలను ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి విషాదంలో రాజకీయాలు చేయడం అనైతిక చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించిందని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోందని మంత్రి అన్నారు.

తొక్కిసలాట బాధాకరం: ప్రభుత్వ విప్

●గుమ్మలక్ష్మీపురం, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో వేంకటేశ్వస్వామి ఆలయంలో తొక్కిసలాటలో భక్తుల మృతి బాధాకరమని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తొక్కిసలాట జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి ఘటనా స్థలానికి విద్యాశాఖ మంత్రి లోకేశ్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులను పంపించారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.17 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆలయం ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్నారన్నారు. వైసీపీ రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న వ్యాఖ్యలను ఆమె ఖండించారు.

జగన్నాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తున్న భక్తబృందం

కురుపాం రూరల్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): కార్తీక ద్వాదశి పర్వదానాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం మొండెంఖల్‌లోని జగన్నాథస్వామి ఆలయంలో అఖండ హరి నామ సంకీర్తనలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం వరకూ కొనసాగనుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ జగదీశ్వరి, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన ఆలయాన్ని సందర్శించారు. అనంతరం వీరంతా నేరేడువలసలో వెలసిన మాలతమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు రంజిత్‌కుమార్ నాయిక్, కోలా రంజిత్‌కుమార్, కలిశెట్టి కొండయ్య, వెంపడాపు భారతి, బెహరా శ్రీనివాసరావు, ఊణ్ణ తిరుమలరావు, గౌడు అర్జున తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

పాలకొండ, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధితో పేదలకు భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. ఆదివారం వీరఘట్టంలోని క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని అంపిలి గ్రామానికి చెందిన చింత దుర్గారావుకు రూ.1.48,427, ఆర్‌బీఆర్‌పేటకు చెందిన తాడేల గోవిందరావుకు రూ.46,084 చెక్కును అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి



బ్రహ్మేంద్రస్వామికి తిరువీధోత్సవం

పార్వతీపురం టౌన్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రహ్మణ, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. స్థానిక కంగటి వీధి కూడలిలో వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణకార సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బి.రంగా, కర్రి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీర బ్రహ్మేంద్రస్వామి చిత్రపటాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో సంఘాల గౌరవ అధ్యక్షుడు ఎం.ప్రకాశరావు, ఉపాధ్యక్షుడు పి.మార్కేండేయులు, కోశాధికారి కె.చంద్రమౌళీ, సహాయ కార్యదర్శి పి.రవికుమార్ పాల్గొన్నారు.

బాధితులకు హెచ్‌సీ ఆర్థికసాయం

పార్వతీపురం టౌన్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక వ్యాధి పడుతున్న వ్యక్తితో పాటు ఇటీవల ఆర్టీసీ కాంప్లెక్స్ పార్సిల్ కౌంటర్ వద్ద జరిగిన బాంబు పేలుడులో గాయపడిన కళాసీలకు పట్టణ పోలీసుస్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కె. కృష్ణమూర్తి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆదివారం బ్రెయిన్ ట్యూమర్‌తో బాధనడుతున్న పట్టణంలోని బొగ్గుల వీధికి చెందిన గొర్లి ఈశ్వరభగవాన్, బెలగాం బోరాడవీధికి చెందిన కలాసీ రెడ్డి రమేశ్‌లకు రూ.5 వేలు చొప్పున అందజేసి హెచ్‌సీ మానవత్వాన్ని చాటుకున్నారు.

ముగ్గురికి రిమాండ్

భామిని, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): సొలికిర గ్రామానికి చెందిన బర్ల ఆనందరావుకుపై దాడి ఘటనలో కొత్త గోవిందరావు, కొత్తకోట వేణమ్మ, కొత్తకోట వెంకటరావులకు కొత్తూరు మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారని బత్తిలి ఎస్ఐ జి.అప్పారావు తెలిపారు. దాంతో నిందితులను జిల్లా జైలుకు తరలించామన్నారు

కిచ్చాడలో చురుగ్గా పారిశుధ్య పనులు

కురుపాం రూరల్, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): కిచ్చాడలో ఆదివారం పారిశుధ్య పనులు చురుగ్గా చేపట్టారు. సర్పంచ్ గవర రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పనులు జరిగాయి. కిచ్చాడ, రామకృష్ణాపురం, పటాయిదొర వలస, వెంకటాపురం గ్రామాల్లోని కాలువల్లో పూడికలు తీశారు. రోడ్డుకు ఇరువైపులా ఉండే పిచ్చిమొక్కలను తొలగించారు. బోర్లు, మంచినీటి బావుల్లో క్లోరినేషన్ చేపట్టారు.

గ్రామాల్లో అఖండ నామసంకీర్తన

భామిని, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): సింగిడి, బిల్లుమడ, ఘనసర, కొరమ తదితర గ్రామాల్లో ఆదివారం అఖండ హరినామ సంకీర్తనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్తీక ద్వాదశి సందర్భంగా ఆదివారం వేకువజాము నుంచి హరేరామ, హరేకృష్ణ నామ సంకీర్తన చేపట్టారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని అఖండ హరినామ సంకీర్తన చేశారు. సింగిడిలో లక్షదీపార్చన, కోలాటం కార్యక్రమాలు చేపట్టారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

కొమరాడ, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కొమరాడ ఎస్ఐ కె.నీలకంఠం స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదురుగా అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి వివరించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నార్కోటిక్స్ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. అనంతరం వాహన పత్రాలను, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించి లేని వారిపై జరిమానా విధించారు. కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం రూరల్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర న్నారు. పులిగుమ్మి-బందలుప్పి రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాకు నాలుగు తారురోడ్డు మంజూరు కాగా పార్వతీపురం మండలానికి ఈ రెండు రోడ్లు చేశారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

జిల్లా సాధన రిలే దీక్షలు విజయవంతం



రిలే దీక్ష చేస్తున్న దృశ్యం

పాలకొండ, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): పూర్వపు పాలకొండ రెవెన్యూ డివిజన్‌ను జిల్లా చేయాలని, లేకుంటే శ్రీకాకుళంలో కలపాలని కోరుతూ మూడు రోజులుగా జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షలు విజయవంతమయ్యాయి. జిల్లా సాధన సమితి పిలుపు మేరకు అన్ని రాజకీయ పార్టీలు, వర్తక, వ్యాపార, ఉద్యోగ, ప్రజా సంఘాలు, మాజీ సైనికులు, రిటైర్డ్ ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. ఆదివారం చేపట్టిన రిలే దీక్షకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, తూర్పుకాపు సంఘం జాతీయ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ శిబిరంలో కూర్చొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొండ ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మూడో రోజు దీక్షలో తిర్లంగి ఉపేంద్ర, దుంపల రమేష్‌బాబు, బుడితి భారతి, ద్వారపూడి అప్పలనాయుడు, అల్లు కోటేశ్వరరావు, రెడ్డి బాలకృష్ణ, వండాన సంతోష్ బొత్స గౌరునాయుడు కూర్చున్నారు. రిలే దీక్షల్లో జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షుడు కనపాక చౌదరినాయుడు, అధ్యక్షుడు బుడితి అప్పలనాయుడు, సాధనసమితి సభ్యులు వి.మన్మథరావు, బి.కాంతారావు, టి.శంకరరావు, ఆర్.రామకృష్ణ, వి.వెంకటరమణ, ఏ.బాబ్జీ, కె.వెంకటరమణ, జి.సింహా ద్రి, ఎస్.సర్వారావు, ఎం.జయశంకర్, ఎస్.నానాజీ, వి.కూర్మారావు, బి.సి.నాయుడు, పి.అక్కలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ●జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పాలకొండను జిల్లా చేయాలని, లేదా శ్రీకాకుళంలో కలపాలని కోరుతూ స్థానిక కోటదుర్గమ్మ ఆలయం జంక్షన్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షుడు కనపాక చౌదరినాయుడు, అధ్యక్షుడు బుడితి అప్పలనాయుడు కోరారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ర్యాలీని అందరూ విజయవంతం చేయాలని వారు కోరారు

సుడా చైర్మన్‌కు వినతిప త్రం

పాలకొండను జిల్లా చేయాలని, లేదా శ్రీకాకుళంలో కలపాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమాలపై సుడా చైర్మన్ కొరికాన రవికుమార్‌కు జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షుడు కనపాక చౌదరినాయుడు, అధ్యక్షుడు బుడితి అప్పలనాయుడు వినతిపత్రం ఆదివారం అందజేశారు. దానిపై సుడా చైర్మన్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళతానని హామీ ఇచ్చారు.

ఎర్రన్నాయుడికి నివాళి



విగ్రహం ఎదుట నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

పాలకొండ, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెద్దకాపువీధిలో ఆదివారం కేంద్ర మాజీ మంత్రి, దివగంత కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతిని నిర్వహించారు. టీడీపీ నాయకులు గుమ్మడి సింహాద్రి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రన్నాయుడు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జి జయశంకర్, శాసపు సర్వారావు, సబ్బా నానాజీ, గుమ్మడి ఉమామహేశ్వరరావు, దుర్గారావు, వెంకటరావు, దుర్గారావు, మాధవరావు, సూర్యనారాయణ, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అలాగే విద్యా సంస్థల అధినేత డాక్టర్ సి.ఎల్.నాయుడు ఆధ్వర్యంలో ఎర్రన్నాయుడు వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చొంగ శివానంద్, వారాడ సుమంత్‌నాయుడు, అల్లు బుల్లిబాబు తదితరులున్నారు.

●గరుగుబిల్లి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): నాగూరులో కేంద్ర మాజీ మంత్రి, దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పల వెలమ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎర్రన్నాయుడు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈ అమ్మ కష్టం ఎవరికీ రాకూడదు

● అనారోగ్యంతో నాలుగు నెలల చిన్నారి మృతి

● రెండేళ్ల కిందట ఇదే విధంగా మొదటి బిడ్డ కన్నుమూత



చనిపోయిన చిన్నారితో తల్లిదండ్రులు, నాన్నమ్మ

కొమరాడ, నవంబరు2(ఆంధ్రజ్యోతి): కొమరాడ మండలం ఉలిపిరి వలస గ్రామానికి చెందిన బిడ్డిక శివాజీ, పద్మశ్రీ దంపతుల నాలుగు నెలల పాప అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వారు కన్నీరు మున్నీరవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గత నెల 17న చిన్నారికి ఆరో గ్యం బాగోలేకపోవడంతో తల్లిదండ్రులు కూనేరు రామభద్రపురం పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. పరిస్థితి మెరుగవకపోవడంతో వైద్యుల సూచన మేరకు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ కొన్ని రోజుల పాటు వైద్యం పొందినా ఫలితం లేకపోయింది. ఆ తర్వాత పాపను విజయనగరం మహారాజ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య సేవలు పొందినా ఆరోగ్యంలో ఎటువంటి పురోగతి కనిపించలేదు. దీంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొం దుతూ ఆదివారం వేకువజామున 3 గంటల ప్రాంతంలో చిన్నారి మృతి చెందింది. దీంతో ఆ గిరిజన దంపతులు భోరున విలపించారు. రెండేళ్ల కిందట ఓ పాప ఇదే విధంగా మరణించగా.. మళ్లీ ఇప్పుడు రెండో బిడ్డ అనారోగ్యంతో చనిపోవడాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. వారిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. కాగా ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి అంబులెన్స్ సమకూర్చారు. దీంతో వారు విశాఖ నుంచి ఉలిపిరివలస చేరుకుని అంత్యక్రియలు పూర్తి చేశారు. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ కారణంగా చిన్నారి మృతి చెందినట్లు కేఆర్‌పురం పీహెచ్‌సీ వైద్యాధికారి శామ్యూల్ జోహ తెలిపారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ

● 5 తులాల బంగారు ఆభరణాలు, 2 కేజీల వెండి సామగ్రి అపహరణ

సీతానగరం, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): లచ్చయ్యపేట ఎన్‌సీఎస్ చక్కెర కర్మాగారం ప్రాంగణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలో ఏకాదశి పూజలు ముగించుకుని అర్చకులు శ్రీనివాసాచార్యులు, వెంకటరమణాచార్యులు ఆలయ తలుపులు వేసుకుని ఇళ్లకు వెళ్లారు. ఆదివారం వేకువ జామున పూజలకు ఆలయం తలుపులు తీయడానికి వెళ్లే సమయానికి దేవతామూర్తులు ఉండే గదుల తలుపు తాళాలు విరగ్గొట్టి ఉండడాన్ని గుర్తించి సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. సెక్యూరిటీ సిబ్బంది ఎం.మోహనరావు సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌చార్జి ఎస్ఐ సింహాచలం, ఏఎస్ఐ లక్ష్మణరావు సిబ్బందితో వచ్చి పరిశీలించారు. ఆలయంలో రాజ్యలక్ష్మమ్మకు ఆలంకరించిన పుస్తెలు, గోదాదేవి అమ్మవారి పుస్తెలు, రామచంద్రస్వామికి, వెంకటేశ్వరస్వామి వారికి అలంకరించిన 5 తులాల బంగారు, 2 కేజీల వెండి ఆభయరణాలు చోరీకి గురయ్యాయి. సెక్యూరిటీ సిబ్బంది మోహనరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ ఘటన స్థలాన్ని పాలకొండ డీఎస్పీ రాంబాబు, పార్వతీపురం రూరల్ సీఐ రంగనాథ్, ఇన్‌చార్జి ఎస్ఐ సింహాచలం, సీసీఎంఎస్ ఎస్ఐ అప్పారావు, ఫింగర్ ప్రింట్ ఎస్ఐ శారద పరిశీలించారు. అనంతరం జాగిలాలతో నేర స్థలంలో పాటు చోరీ జరిగిన ప్రాంతాన్ని, సెక్యూరిటీ అధికార సిబ్బంది విధులు నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు.

విద్యార్థిని రప్పించేందుకు ఆర్థికసాయం

సాలూరు, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): లండన్ నుంచి విద్యార్థిని రప్పించేందుకు స్థానిక టీడీపీ నాయకుడు విక్రమ్ రమణ ఏర్పాటు చేశారు. అందుకు సంబంధించిన రూ.1.50 లక్షలను విద్యార్థి కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సాలూరులో సారిక వీధిలో నివాసం ఉంటున్న బూర్లె పార్థసారధి, లీల దంపతుల కుమారుడు బూర్లె ప్రవీణ్‌కుమార్ ఎంఎస్ చేయడానికి బ్యాంక్‌లోన్ తీసుకుని లండన్ వెళ్లాడు. అక్కడ కోర్సు పూర్తయిన తర్వాత ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా అనారోగ్యానికి గురయ్యాడు. డాక్టర్లు రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బ తిన్నాయని గుర్తించారు. ప్రవీణ్ వీసా గడువు ఫిబ్రవరితో ముగియనుండటం, అతడు స్వదేశం రావడానికి ఆర్థిక పరిస్థితి సహకరించని పరిస్థితి నెలకొంది. విషయాన్ని తెలుసుకున్న విక్రం రమణ.. యూఎస్‌లో ఉంటున్న ఎన్ఆర్ఐ సాలూరు మెంటాడ వీధికి చెందిన సారిక ఉదయ్ జ్ఞానేశ్వర్‌ను సంప్రదించారు. దాంతో ఆయన తన మిత్ర బృందం కలిసి ప్రవీణ్‌ను భారత్ తీసుకు రావడానికి రూ.1.50 లక్షలు ఏర్పాటు చేశారు. ఆ నగదును విక్రమ్ రమణ.. ప్రవీణ్ కుటుంబానికి అందజేశారు.

560 లీటర్ల సారా స్వాధీనం



సారా స్వాధీనం చేసుకున్న అధికారులు

కొమరాడ/ పార్వతీపురం టౌన్, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): కొమరాడ మండలం గుమడ సమీపంలో నిర్వహించిన దాడుల్లో ఆదివారం 560 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిం టెండెంట్ ఎ.సంతోష్ ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు గుమడ సమీపంలో దాడులు నిర్వహించగా 560 లీటర్ల సారాతో పాటు 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఘటనలో గుమడ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. మరో ఏడుగురిపై కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శిరీష, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఆర్.చంద్రకాంత్, ఎస్ఐ సింహాద్రి తదితరులు పాల్గొన్నారన్నారు.

ప్రజలతో పాటు భక్తులకూ భద్రత కరువు

పాలకొండ, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజలతో పాటు భక్తులకు కూడా భద్రత కరువైందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ ఆదివారం సాయంత్రం పాలకొండలో ప్రధాన రహదారిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో పలు దేవాలయాల్లో భక్తులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు కనపాక సూర్యప్రకాశ్, వెలమల మన్మథరావు, పాలవలస ధవళేశ్వరరావు, దుప్పాడ పాపినాయుడు, లక్ష్మణరావు, పల్లా భాను, దుంపల చిన్ని, విజయ్‌కుమార్, కాంతారావు తదితరులున్నారు.

గల్లంతైన మహిళ కోసం గాలింపు ముమ్మరం



నదీతీరంలో మాట్లాడుతున్న తహసీల్దార్

భామిని, నవంబరు2 (ఆంధ్రజ్యోతి): కాట్రగడ వద్ద వంశధారలో అదే గ్రామానికి చెందిన మహిళ గడు జడ్డి గల్లంతైన నేపథ్యంలో ఆదివారం ఆమె కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎన్.శివనారాయణ మాట్లాడుతూ వంశధారలో వరద ప్రవాహం అధికంగా ఉన్న నేపథ్యంలో ఎవరూ స్నానాలకు, ఈత కొట్టేందుకు దిగరాదన్నారు. పుణ్యస్నానాలు, దీపాలు విడిచిపెట్టేందుకు మహిళలు నదిలోకి వెళ్లరాదన్నారు.